# ఇదండీ నా కథ

ఎ.జి.కృష్ణమూర్తి

ధీరూభాయిజమ్ & ఎదురీత పుస్తకాల రచయిత

ఎమెస్కో

# విషయసూచిక


**I. జన్మభూమి .................................................. 9–72**

1. కథా పరిచయం ........................................ 11
2. ధీరూభాయి... ............................................ 15
3. నిరీక్షణ.................................................. 18
4. కల్సుకున్నాం.............................................. 22
5. బాల్యం... ................................................ 25
6. కష్టాలు... ................................................ 30
7. కోర్టు నౌకరీ.............................................. 33
8. మెచ్చుకోలు... ............................................ 38
9. బాపట్ల .................................................. 41
10. ఎందరో బాపట్ల మహానుభావులు... ................... 44
11. గుంటూరు... .............................................. 53
12. నాగార్జున కొండ... ....................................... 58
13. చెన్నపట్నం .............................................. 62
14. మన భాగ్యనగరం... ...................................... 67

**II. కర్మభూమి.................................................. 73–172**

1. అహమ్మదాబాద్.............................................. 75
2. కాలికో కథ .............................................. 79
3. అడుగులో హంసపాదు.......................................... 85
4. గుజరాత్... ................................................ 92
5. మరో ప్రపంచం... .......................................... 97
6. కమ్యునల్ రైట్స్.............................................. 101
7. శిల్పీ ఎడ్వర్‌టైజింగ్.......................................... 105
8. కొత్త ప్రపంచం ............................................ 114
9. యాకూబ్ .................................................. 120
10. విమల్...................................................... 123
11. రిలయన్స్, నరోడా... ...................................... 128

12. ఫ్రాంక్ సిమాయిస్...................................... 132
13. ధీరూభాయి మిత్రులు... ................................ 136
14. మార్పు... ................................................ 142
15. విమల్ ఫేషన్ షోలు... ................................ 145
16. సమస్యల వలయాలు.................................... 153
17. విమల్ విజయాలు..................................... 159
18. నిజాయితీలో మొదటి పాఠం .......................... 162
19. మరో ప్రస్థానానికి నాంది .............................. 165

**III. కర్మ ఫలం...................................................... 173-298**

1. నాదంటూ ఒక ముద్ర ................................. 175
2. తొలి మెట్లు ............................................. 179
3. అంకురించిన విలువలు ............................... 184
4. ముద్ర మనిషి............................................ 189
5. తప్పటడుగులు ......................................... 192
6. ఆర్థిక నిజాయితీ....................................... 197
7. నాగ .................................................... 202
8. ఎత్తుకి ఇంకా ఎత్తుకి................................... 215
9. సందీప్.................................................. 221
10. ముద్ర వీడియోటెక్.................................... 228
11. డిడిబి.................................................. 232
12. మైకా .................................................. 238
13. బాల్కి, భౌమిక్, ఫిలిప్................................ 252
14. మధ్య తరగతి విలువలు ............................. 258
15. మినీ కథలు............................................ 262
16. ముద్ర లెటర్స్.......................................... 269
17. రిలయన్స్ ఇన్ఫోకాం కథ............................ 276
18. బై బై ముద్ర.......................................... 283
19. కొత్త మలుపు .......................................... 293

**రచయిత గురించి ............................................ 321**

# 1
# కథా పరిచయం

నేనొక పుస్తకాల పురుగును.

బాల్యంలో కథల పుస్తకాలు, చందమామ బాలమిత్రలాంటివి చదివేవాడిని.

టీనేజ్‌లో ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ వారపత్రికలలో వచ్చిన ప్రతి సీరియల్ విడవకుండా చదివేవాడిని... చక్రభ్రమణం వచ్చేరోజుల్లో గుంటూర్లో శంకర్‌విలాస్ హోటల్ బయట ఉన్న బుక్‌స్టాల్ దగ్గర కొత్త సంచిక వచ్చేదాకా పడిగాపులుగాస్తుండే వాణ్ణి.

ఇంకొంచెం పెద్దయ్యాక, ఇంగ్లీషులో వేలాది నవలలు చదివాను. రాత్రిళ్లు మేలుకొని పుస్తకాలు పూర్తి చేసిన రోజులున్నాయి.

ముద్ర స్థాపించి, కార్పొరేట్ రంగ ప్రవేశం చేశాక, మేనేజ్‌మెంట్ మీద, ముఖ్యంగా మార్కెటింగ్‌మీద చదవని పుస్తకం లేదు. అవి అందించిన జ్ఞానం నాకెంతో మేలు చేసింది.

కొన్ని దశాబ్దాలక్రితం చదివిన ఒక పుస్తకం చెప్పిన జీవితసారం నేటిదాకా నేను మరువలేదు.

"జీవితంలో మనం ప్రస్తుతం ఉన్న చోటు, పరిస్థితులు మనం కావాలని ఎంచుకున్నవే".

జీవితం బాగుంటే జీవనయానం హాయిగా, ఎంతో సులువుగా గడిచి పోతుంది. అరే, అప్పుడే నాకు షష్టిపూర్తా అనే అనుమానం కలుగుతుంది.

జీవితం కష్టతరమైతే, ప్రతిరోజు ఒక యుగంలా గోచరిస్తుంది. కాలం ముందుకెళ్లదేం, అనిపిస్తుంది.

జీవనయానం సుఖంగా ఉన్నా, కష్టాలమయమైనా, పైన ఉదహరించిన వాక్యం నిర్దిష్టంగా చెప్పేది ఒక్కటే: మన నిర్ణయాలే మన మంచికైనా చెడుకైనా కారణాలని.

పుట్టుక, మరణం మనం అనుకుంటే కలిగేవికావు.

అలాగే ప్రకృతి వైపరీత్యాలు - భూకంపాలు, తుఫానులు లాంటివి, పలురకాల ఇతర ప్రమాదాలు మనం తీసుకున్న నిర్ణయాల వల్లో మనం కాంక్షిస్తే జరిగేవో కాదు.

కాని, ఒక జీవనయానంలో నేడు జీవితంలో ప్రస్తుతం మనమున్న చోటు నిశ్చయంగా మనం ఎంచుకున్నదే. మన పలు నిర్ణయాల ఫలితమే. ఎవరు నమ్మినా నమ్మకపోయినా నేను మాత్రం నమ్ముతాను దీన్ని.

ఫిబ్రవరి, పది, పందొమ్మిదివందల అరవైఏడున నాకు జరిగిన పెళ్లి నా నిర్ణయమే.

ఆపైన నలుగురు పిల్లలు మా ఇద్దరి నిర్ణయాలే.

అక్టోబరు 31, పందొమ్మిది వందల అరవై ఎనిమిదిన మూటముల్లె సర్దుకొని హైదరాబాదు నుంచి అహమ్మదాబాదుకి వలస పోవటం మా నిర్ణయమే.

సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగాన్ని వదలి, ఒక ప్రైవేటు సంస్థలో, అదీ దేశంకాని దేశంలో చేరటం ఆరోజుల్లో ఒక గొప్ప విప్లవాత్మకమైన నిర్ణయమే. ప్రభుత్వోద్యోగమంటే హాయిగా కడుపులో నీళ్లు కదలకుండా, రిటైరయ్యిందాకా కాలక్షేపం చేయటం అనే భావన ఉండేది ఆరోజుల్లో. నేడంటే ప్రతిదానికి విదేశాల పరుగులు సామాన్యమైపోయినయి కాని, ఆ రోజుల్లో మా నిర్ణయం కుటుంబసభ్యుల నందరిని ఒక గొప్ప 'షాక్'కి గురి చేసింది.